RNI NO.TELTEL/2023/90455

మన ప్రజాప్రతినిధి దినపత్రిక

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 178 మంగళవారం, ఏప్రిల్ 29 2025, పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు

సంప్రదించండి

7382966665
7382566600

## పార్టీ ఎమ్మెల్యేలకు రేవంత్ హెచ్చరిక

# నెక్స్ట్ జరిగేది ఇదే...



**హైదరాబాద్ :**ముఖ్యమంత్రి రేవంత్ కీలక వ్యాఖ్యలు చేసారు. పార్టీ బహిరంగ సభలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యల పైన మండిపడ్డారు. కేసీఆర్ ప్రసంగంలో పస లేదన్నారు. తాము రాజకీయ ప్రతీకారాలకు దూరం అని స్పష్టం చేసారు. కేసుల విషయంలో చట్ట ప్రకారమే ముందుకు వెళ్తామన్నారు. రాహుల్ గాంధీ తో తనకు ఉన్న సత్సంబంధాల పై ఎవరికీ వివరణ ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. పార్టీ నేతల పైన రేవంత్ సీరియస్ అయ్యారు. తాను ఎవరికైనా కమిట్‌మెంట్ ఇస్తే పూర్తి చేస్తానని చెప్పిన రేవంత్.. తన భవిష్యత్ లక్ష్యాలను స్పష్టం చేసారు.మంచి రిలేషన్ ఉందిపార్టీ సీనియర్ నేత జానారెడ్డితో సమావేశం అయిన సీఎం రేవంత్ మీడియాలో చిట్ చాట్ లో కీలక అంశాల పైన స్పందించారు. ఇందిరా గాంధీ తెగువను గుర్తు చేసుకున్నారు. ఒక దేశాన్ని ఓడించి చరిత్రలో నిలిచారన్నారు. వరంగల్ బీఆర్ఎస్ సభలో కేసీఆర్ తన అక్కసు మొత్తం వెల్ల గక్కారని వ్యాఖ్యానించారు. కగార్‌పై తమ పార్టీ నిర్ణయం తీసుకున్నాక ప్రభుత్వ విధానం ప్రకటిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రపంచంలో ఇంధిరా గాంధీకి మించిన యోధురాలు లేరని ప్రశంసించారు. ఒక దేశాన్ని ఓడించిన చరిత్ర ఇందిరాగాంధీ కే దక్కుతుందని రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. మాజీ సీఎం కేసీఆర్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ వాళ్ల అవసరాలకు అనుగుణంగా మాట్లాడుతారని ఆరోపణలు చేశారు. తనకు ,రాహుల్ గాంధీ మధ్య మంచి రిలేషన్ ఉందని ఉద్ఘాటించారు. తాను ఎవర్నీ నమ్మించాల్సిన అవసరం లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన స్కీం లు ఏ రాష్ట్రంలో అమల్లో లేవని తెలిపారు. ఎన్నికలకు చివరి 6 నెలలు తన పాలనపై చర్చ జరుగుతుందని అన్నారు. నిన్నటి వరంగల్ సభలో మాజీ సీఎం కేసీఆర్ తన అక్కసు మొత్తం వెళ్లగక్కారని విమర్శించారు. పిల్లగాళ్లు అని కేసీఆర్ అన్నారని... మరి వారినేందుకు అసెంబ్లీకి పంపిస్తున్నారని ప్రశ్నించారు.

## ప్రధాని మోదీ పర్యటన పూర్తి

# షెడ్యూల్ వచ్చేసింది



**అమరావతి:**ప్రధాని మోదీ మే 2న మధ్యాహ్నం 3 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకోనున్నారు. అక్కడి నుంచి హెలికాప్టర్ లో మధ్యాహ్నం 3.30 గంటలకు అమరావతిలోని హెలిప్యాడ్ వద్ద దిగనున్నారు. అక్కడి నుంచి ప్రధాన వేదిక వరకు 1.1 కి.మీ. మేర రోడ్డు షోలో పాల్గొంటారు. 15 నిమిషాలపాటు రోడ్డు షో ఉండనుంది.ఇక 3.45 గంటల నుంచి 4 గంటల వరకు అమరావతి పెవిలియన్‌ను సందర్శించనున్నారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు సభ జరుగుతుంది. తొలుత అమరావతి పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ప్రధాని మోదీ సభలో ప్రసంగిస్తారు.సభ ముగిసిన అనంతరం 5.10 గంటలకు హెలికాప్టర్‌లో బయల్దేరి గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా ఢిల్లీ వెళ్లనున్నారు. ప్రధాన వేదికపై 20 మంది.. ప్రధాని సభ కోసం మూడు వేదికలు సిద్ధం చేస్తున్నారు. ప్రధాన వేదికపై ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహా మొత్తం 20 మంది ముఖ్య నేతలు కూర్చోనున్నారు. మిగిలిన మంత్రులు, నేతలు, వీవీఐపీల కోసం మరో వేదిక ఏర్పాటు చేశారు.

## రాష్ట్రంలో అప్రకటిత కరెంట్ కోతలు


### ఎక్కడున్నాయో చూపించండి



**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్రంలో ఎడాపెడా కరెంటు కోతలు ఉన్నాయని, తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఎప్పుడు కరెంటు పోయేది చెప్పలేమని అందుకే బీఆర్ఎస్ సభకు 200 జనరేటర్లను ఏర్పాటు చేసుకున్నామని మంత్రి కేటీఆర్ చెప్పిన విషయం తెలిసిందే. ఇక ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో అప్రకటిత కరెంటు కోతలు ఉన్నాయని బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మంత్రులు నేతలు మండిపడుతున్నారు.రాష్ట్రంలో అప్రకటిత కరెంట్ కోతలు లేవురాష్ట్రంలో అప్రకటిత విద్యుత్ కోతలు లేవని, నిన్న బీఆర్ఎస్ చేసిందంతా తప్పుడు ప్రచారం అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు . నేడు హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ లో 33/11 విద్యుత్ ఉపకేంద్రానికి మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సిఎండి వరుణ్,ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ 2.14 కోట్లతో విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన చేసుకున్నామన్నారు. దీనిద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మెరుగైన విద్యుత్ అందుతుందన్నారు.విద్యుత్ శాఖ కి సంబంధించిన సమీక్షలలో అనేక జాగ్రత్తలు తీసుకున్నామని, ఎక్కడ విద్యుత్ ఇబ్బందులు ఉండకూడదని అధికారుల సాంకేతిక అవసరాలు కూడా తెలుసుకుని తీర్చామన్నారు.

## ఏపీలో నామినేటెడ్ పోస్టుల భర్తీ డీసీసీబీ

# డీసీఎంఎస్ ఛైర్మన్ల ప్రకటన



**అమరావతి:**ఏపీలో సీఎం చంద్రబాబు ఇవాళ మరో విడత నామినేటెడ్ పోస్టుల్ని భర్తీ చేశారు. ఇందులో ప్రధానంగా రాష్ట్రంలోని సహకార బ్యాంకులైన డీసీసీబీ, జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాలైన డీసీఎంఎస్ ఛైర్మన్ పోస్టుల్ని భర్తీ చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. ఇందులో రాష్ట్రంలో పలు ఛైర్మన్ పోస్టుల్ని కూటమి పార్టీలకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. దీంతో కూటమిలో ఎప్పటి నుంచో నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూస్తున్న వారికి కాస్త ఊరట దక్కిన ట్లయింది.రాష్ట్రంలో ఇవాళ ప్రకటించిన డీసీసీబీ ఛైర్మన్ పోస్టుల్లో శ్రీకాకుళం డీసీసీబీ ఛైర్మన్ గా శివ్వల సూర్యనారాయణ(టీడీపీ),విశాఖ డీసీసీబీ ఛైర్మన్‌గా కోన తాతా రావు(జనసేన), విజయనగరం డీసీసీబీ ఛైర్మన్‌గా కిమిడి నాగార్జున(టీడీపీ), గుంటూరు డీసీసీబీ ఛైర్మన్‌గా మక్కెన మల్లికార్జునరావు(టీడీపీ), కృష్ణా డీసీసీబీ ఛైర్మన్‌గా నెట్టెం రఘురామ్(టీడీపీ), నెల్లూరు డీసీసీబీ ఛైర్మన్‌గా ధనుంజయరెడ్డి(టీడీపీ), చిత్తూరు డీసీసీబీ ఛైర్మన్‌గా అమాస రాజశేఖర్ రెడ్డి(టీడీపీ), అనంతపురం డీసీసీబీ ఛైర్మన్‌గా కేశవరెడ్డి(టీడీపీ), కర్నూలు డీసీసీబీ ఛైర్మన్‌గా డి.విష్ణువర్ధన్ రెడ్డి(టీడీపీ), కడప డీసీసీబీ ఛైర్మన్‌గా బి.సూ ర్యనారాయణరెడ్డి (టీడీపీ) కి అవకాశం ఇచ్చారు.డీసీఎంఎస్ ఛైర్మన్లుగా శ్రీకాకుళానికి అవినాష్ చౌదరి (టీడీ పీ), విశాఖలో కొట్ని బాలాజీ (టీడీపీ), విజయనగరానికి గొంప కృష్ణ (టీడీపీ), గుంటూరుకు వడ్రాణం హరిబాబు (టీడీపీ), కృష్ణాకు బండి రామకృష్ణ (జనసేన), నెల్లూరుకు గొనుగోడు నాగేశ్వరరావు (టీడీపీ), చిత్తూరుకు సుబ్రమణ్యం నాయుడు (టీడీపీ), అనంతపురానికి నెట్టెం వెంకటేశ్వర్లు (టీడీపీ), కర్నూలుకు నాగేశ్వర యాదవ్ (టీడీపీ), కడప జిల్లాకు యర్లగుండ్ల జయప్రకాష్ (టీడీపీ)కి ఇచ్చారు.




## గ్రూప్-1 నియామకాలపై

## హైకోర్టులో టీజీపీఎస్సీ అప్పీలు

**హైదరాబాద్ :**గ్రూప్-1 నియామకాలపై హైకోర్టులో టీజీపీఎ స్సీ అప్పీల్ పిటీషన్ వేసింది. తెలంగాణలో గ్రూప్-1 నియామకాలను తాత్కాలికంగా నిలిపి వేయాలంటూ హైకోర్టు సింగిల్ బెంచ్ ధర్మాస నం జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను నిలిపి వేయాలని తన అప్పీల్ పిటిషన్లో కోరింది. దీనిపై సీజే ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టనుంది. గ్రూప్ 1 నియామకాల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయంటూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించడంతో నియామక ప్రక్రియకు అంతరాయం నెలకున్న సంగతి తెలిసిందే.




## హైకోర్టులో కేటీఆర్‌కు ఊరట

**హైదరాబాద్, ఏప్రిల్ 28:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఊరట లభించింది. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేట ీఆర్‌పై నమోదైన కేసును తెలంగాణ హైకోర్టు సోమవారం కొట్టివేసింది. ఇరువైపులా వాదనలు విన్న తర్వాత ఈ కేసును జస్టిస్ కె. లక్ష్మణ్ కొట్టివేశారు.సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలోని పార్టీ అధిష్టానానికి రూ. 2500 కోట్లు పంపించారంటూ కేటీఆర్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బత్తిన శ్రీనివాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## మోదీ వస్తున్నారు ఇకపై

# అమరావతి అభివృద్ధి అన్ స్టాపబుల్

**అమరావతి:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అమరావతి అభివృద్ధి పైన ప్రస్తుతం అందరి ఆసక్తి నెలకొంది. ప్రధాని నరేంద్ర మోదీ అమ రావతి నిర్మాణాల పునః ప్రారంభానికి రానున్న క్రమంలో రాజధాని అమరావతి పైన ప్రధానంగా చర్చ జరుగుతుంది. ఇక ఇదే క్రమంలో విట్ యూనివర్సిటీలో వి లాంచ్ ప్యాడ్ 2025 స్టార్టప్ ఎక్స్పోకు హాజరైన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రాజధాని అమరావతి అభివృద్ధి పైన కీలక వ్యాఖ్యలు చేశారు.అమరావతి అభివృద్ధిపై సీఎం చంద్రబాబుఅమరావతి అభివృద్ధి అన్ స్టాపబుల్ అని సీఎం చంద్రబాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. వైజాగ్ లో గూగుల్ సెంటర్ వస్తుందని, కొత్త ఎయిర్పోర్ట్ నిర్మాణం పూర్తి కానుందని రాష్ట్రం ప్రగతిపథంలో ముందుకు సాగు తుందన్నారు. ప్రధాని నేతృత్వంలో మేకిన్ ఇండియా ముందుకు సాగుతుందని చంద్రబాబు తెలిపారు. దేశ అభివృద్ధిలో సాంకేతికత కీలకపాత్ర పోషిస్తుందని, సాంకే తికతలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందు వరుసలో నిలవాలని, అందుకు తగిన కృషి జరుగుతుందని చంద్రబాబు తెలి పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలులో దేశంలోని కీలకమైన డ్రోన్ సిటీ నిర్మాణం చేస్తున్నామని, సాటిలైట్ కూడా ఇక్కడి నుంచి పంపే ఏర్పాటు చేస్తామని చంద్రబాబు వెల్లడించారు. విద్యార్థులందరూ సాంకేతికతను అందిపుచ్చు కోవాలని ఆయన సూచించారు. ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో అమరావతికి భూములు సేకరించామని, 29 వేల మంది రైతులు అమరావతికి భూములు ఇచ్చారని, వాళ్ళు కొందరినైనా దత్తత తీసుకోవాలని చంద్రబాబు ఆకాంక్షించారు.స్వర్ణాంధ్ర 2047 రోడ్ మ్యాప్ సిద్ధంమే రెండవ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ అమరావతికి వస్తున్నారని చంద్రబాబు మళ్లీ అమరావతి పనులు పునః ప్రారంభం అవుతాయని తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 రోడ్ మ్యాప్ సిద్ధం చేశామని, విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఇవ్వడానికి ఏం చేయాలో అది చేస్తామని చంద్రబాబు పేర్కొన్నారు.



# ప్రజలను మభ్య పెట్టే యత్నంలో కెసిఆర్

## కేంద్రమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్,ఏప్రిల్28:** బిఆర్ఎస్ వజ్రోత్సవ సభవల్ల దేశానికి, రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తామని, గెలుస్తామని ప్రకటించడం ద్వారా ప్రజల్లో గందరగోళం సృష్టించడం తప్ప మరోటి లేదన్నారు. కేవలం మభ్య పెట్టే యత్నాల్లో కెసిఆర్ ఉన్నారని విమర్శించారు. బిఆర్ఎస్ తన పాలనలో ఆ పార్టీ ఏం చేసిందో, ఏం చేయలేదో చెప్పుకోలేక పోయిందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రజలకే ఏమీ చేయలేని ముఖ్యమంత్రి దేశానికి ఏం చేస్తారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ కాకపోతే.. అంతర్జాతీయ రాష్ట్ర సమితి పెట్టుకోవాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో తెరాస పతనం ప్రారంభమైందని వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వాన్ని తిట్టడానికి, భాజపాను విమర్శించడానికి, ప్రజలను తప్పుదోవ పట్టించడానికే వజ్రోత్సవ సభ నిర్వహించిందని సంజయ్ విమర్శించారు. 9ఏళ్ల పాలనలో తెరాస ఏం చేసిందో, భవిష్యత్తులో ఏం చేయబోతుందో చెప్పకుండా భాజపా లక్ష్యంగానే సమావేశాలు నడిచాయని అన్నారు. రాష్ట్రంలో తెరాస పతనం మరింత ప్రారంభమైందని అభిప్రాయపడ్డారు. ఆ తీర్మానాల వల్ల రాష్ట్రానికి, దేశానికి ఎలాంటి ప్రయోజనం లేదని అభిప్రాయపడ్డారు. మోదీ పాలనలో దేశ ఆర్థిక వ్యవస్థపై విమర్శలు చేసిన కేసీయార్ తెలంగాణ ఆర్థిక వ్యవస్థను అప్పులపాలు చేసిందినిజం కాదా అని ప్రశ్నించారు. మోడీ విధానాల్ని ఇతర దేశాల అధినేతలు ప్రశంసించిన విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఈఎస్ఐ, సహారా కుంభకోణాలు వాస్తవమా కాదా అని ప్రశ్నించారు. భాజపా మతతత్వ పార్టీ అన్న కేసీఆర్ విమర్శలపై బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. దేశానికే ఎంఐఎం పార్టీ క్యాన్సర్ లాంటిదని, అలాంటి క్యాన్సర్ గొంతులో వేసుకున్నది కెసిర్ అని ఎదురుదాడికి దిగారు. ఎంఐఎం మతపార్టీ కాదా అని ప్రశ్నించారు. అవకాశమిస్తే కేసీఆర్ ముస్లింలకు 20శాతం రిజర్వేషన్లు కూడా అమలు చేస్తారని విమర్శించారు. కాంగ్రెస్-తెరాస ఒకటేనన్న సంజయ్.. కాదని చెప్పినా జనం నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. భాజపాను ఒంటరిగా ఎదుర్కోలేక భాజపాయేతర పక్షాలు ఒక్కటవుతున్నాయని, ఎన్ని కూటములు ఏర్పడినా..తెలంగాణలో తదుపరి భాజపాదే అధికారమని స్పష్టం చేశారు. మహిళా గవర్నర్‌కు రాష్ట్రంలో కనీస గౌరవం దక్కడం లేదన్నారు.కేంద్ర ప్రభుత్వ నిధులతోనే ఆయా గ్రామాలు అభివృద్ధి చెందాయని, అవార్డులు పొందాయని గుర్తు చేశారు. లక్షల కోట్ల అప్పులున్న తెలంగాణ ధనిక రాష్ట్రమా. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలిచ్చే పరిస్థితి లేదు.



## తెలుగుదనంతో మెరిసిన బాలయ్య

**ఢిల్లీ:**ప్రముఖ తెలుగు సినీ నటుడు నందమూరి బాలక్రిష్ణ అరుదైన గౌరవం అందుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే పౌర పురస్కారం మూడవది అయిన పద్మభూషణ్ అవార్డుని ఆయన సోమవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా బాలయ్య తెలుగుదనంతో మెరిపించారు. తెలుగు జాతి నిలువెత్తు సంతకం అయిన పంచెకట్టుతో ఆయన కనిపించారు. తెలుగు వెలుగులను అలా ఢిల్లీలో వెలిగించారు.కళ ఫిల్మ్ అభినయం విభాగంలో ఆయనకు ఈ అవార్డు దక్కింది. ఇక బాలయ్య పేరుని ప్రకటించగానే ఆయన ఉత్సాహంగా నడుస్తూ అందరికీ అభివాదం చేసుకు ంటూ వేదికను అధిరోహించారు. రాష్ట్ర పతికి వినయంగా నమస్కరించి చిరున వ్వులు చిందిస్తూ ఆయన ఈ అత్యుత్తమ పురస్కారాన్ని అందుకున్నారు.బాలయ్య తెలుగు సినిమా రంగానికి గత యాభై ఏళ్ళకు పైగా విశేష సేవలను అందిస్తున్నారు. ఆయన అన్ని జానర్లలో నటిస్తూ మెప్పిస్తూ వస్తున్నారు. ఈ తరంలో పౌరాణిక, సాంఘిక, చారిత్రాత్మక జానపద జానర్లలో నటించిన ఏకైక నటుడిగా పేరు తెచ్చుకున్నారు. అంతే కాదు తెలుగులో తొలి సైన్స్ ఫిక్షన్ కి ఆయనే నాంది పలికారు. అది ఆదిత్య 369గా ఈ రోజుకీ జనం గుండెల్లో ఉండిపోయింది. అదే విధంగా ఫ్రాక్షన్ సినిమాలకు ఆయనే కేరాఫ్ అడ్రస్ గా నిలిచారు.ఇక నందమూరి బాలయ్య ఈ అవార్డు అందుకోవడం పట్ల ఆయన అభిమానులు హర్షన్ వ్యక్తం చేస్తున్నారు. ఆనాడు అన్న నందమూరి



# ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి వ్యక్తి మృతి




**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 28:**చేగుంట మండలం బోనాల కొండాపూర్ గ్రామము చెందిన బుర్కా హర్ష వర్ధన్ (17) ఈరోజు వారి కులస్తుల దశదిన కర్మ కార్యక్రమంలో భాగంగా గ్రామ పెద్ద చెరువు నందు స్నానాలు చేస్తుండగా మధ్యాహ్నం ఒకటిన్నర గంటల సమయంలో ప్రమాదవశాత్తు చెరువులో కాలుజారి నీటిలో మునిగిపోయినాడు,వెంటనే నీటిలో నుండి బయటకు తీయగా అపస్మారక స్థితిలో ఉండగా వెంటనే నార్సింగి చారి హాస్పిటల్‌కి తీసుకువెళ్లగా అక్కడ డాక్టర్ పరీక్షించి మార్గమధ్యంలో నే చనిపోయినాడు అని తెలిపినాడు ఇట్టి విషయంలో కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్ ఐ జి,చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించరు

# నిత్య అన్నదానానికి విరాళం



**గుంటూరు, పెదకాకాని ఏప్రిల్ 28 (మన ప్రజా ప్రతినిధి):** గుంటూరు జిల్లా పెదకాకాని మల్లేశ్వర స్వామి దేవస్థానం నిత్య అన్నదానానికి గుంటూరు పట్టణం కొరిటి పాడుకు చెందిన పూనూరు బసివిరెడ్డి ధర్మపత్ని శైలజ దంపతులు పూనూరు మాల కొండారెడ్డి జ్ఞాపకార్థంగా 1,11,116 విరాళం అందజేసినట్లు ఆలయ ఉప కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలా కుమార్ సోమవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు దాతల కు ప్రత్యేక దర్శనం, పండితులచే వేద ఆశీర్వచనం,శేష వస్త్రంతో సత్కరించి స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేసినట్లు లీల కుమార్ వెల్లడించారు.నిత్య అన్నదానానికి దాతలు సహకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా లీలా కుమార్ విజ్ఞప్తి చేశారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 28:**చేగుంట మండలం, బి కొండాపూర్ గ్రామంలో ఇటీవల కాలంలో పొంది భాను మరణించిన విషయం తెలుసు కొని వారి కుటుంబాన్ని పరామర్శించి,దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు చేగుంట యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్ 50 కిలోల బియ్యం ఆర్థక సాయం అందజేశాడు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బ్యాగరి రమేష్, గౌరిమిండ్ల శ్రీనివాస్, కత్తుల నర్సింలు,వడియారం ప్రభాకర్,బ్యాగరి రామస్వామి, పటల్ సిద్ధిరాములు, గడ్డం బాలరాజు,నీరుడు ఎల్లం, బ్యాగరి సంజీవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తూ రక్షణా గా నిలుస్తున్న హుస్నాబాద్ షీటీమ్ బృందం

**సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.**



**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం** :చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని పోతారెడ్డిపల్లి గ్రామంలో ప్రజలకు మహిళలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్,ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్,ట్రాఫికింగ్, సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్కూల్ వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని సూచించారు,సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు సూచించారు. మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.అవగాహన కల్పించిన హుస్నాబాద్ షీటీమ్ బృందం హెడ్ కానిస్టేబుల్ సదయ్య, మహిళ కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుల్ కృష్ణ

# గుంటూరు నగర మేయర్ గా కోవెలమూడి రవీంద్ర



**గుంటూరు, పట్టణం ఏప్రిల్ 28 (మన ప్రజా ప్రతినిధి) :** సోమవారం,జరిగిన గుంటూరు నగర మేయర్ ఎన్నికలో కూటమి అభ్యర్థి కోవెలమూడి రవీంద్ర 34 ఓట్లు తో గెలుపొందారు.ఈ మేరకు ఎన్నికల అధికారి మరియు జిల్లా సంయుక్త పాలన అధికారి భార్గవ తేజ అధికారికంగా ప్రకటించారు.ప్రత్యర్థి వైసిపి పార్టీ అభ్యర్థి అచ్చాల వెంకట్‌రెడ్డికి 27 ఓట్లకు మాత్రమే పరిమితం కావడంతో కోవెలమూడి గెలుపు లాంచనమైంది.నగర మేయర్‌పీఠం కూటమి కైవసం కావడంతో ఆ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సా హం నెలకొందిగుంటూరు నగర మేయర్‌గా కోవెలమూడి గెలుపొందడంతో కూటమి నాయకులు,శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు.

# మైనర్లకు బైక్ ఇస్తే పేరెంట్స్ పై కేసులు..

**మన ప్రజాప్రతిని తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:**పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం లైసెన్స్ లేకుండానే హై స్పీడ్ బైకులు నడుపుతూ పట్టుబడిన 31 మంది మైనర్లు...వారంలో 266 డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు ఈ ఏడాది మూడు నెలలలో 243 రోడ్డు ప్రమాదాలు ..84 మంది మృతి... 686 మందికి తీవ్రమైన గాయాలు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా ప్రత్యేక దృష్టి పెట్టిన జిల్లా పోలీసు యంత్రాంగం స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏడు రోజుల్లో దాదాపు 31 మంది మైనర్ డ్రైవింగ్, 266 డ్రంకన్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. డ్రైవింగ్ చేస్తూ పట్టుబడ్డ మైనర్లతో పాటు వారి తల్లిదండ్రులు, వెహికల్ ఓనర్లపై ఆయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేసినట్లు తెలిపారు. స్కూళ్లు, కాలేజీలకు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని పోలీస్ కమిషనర్ సూచించారు. మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోను వాహనాలు ఇవ్వొద్దని సూచించారు.మైనర్లు యాక్సిడెంట్ చేసి ఎదుటి వ్యక్తి చనిపోతే, అతడికి బైక్ ఇచ్చిన యజమానికి 3 ఏండ్ల జైలు శిక్ష, జరిమానా తప్పదని హెచ్చరించారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వెహికల్స్



నడిపితే ఉపేక్షించే ప్రసక్తి లేదని, లైసెన్సు లేనివారికి వాహనాలు ఇవ్వవద్దని యజమానులకు సూచించారు. మైనర్లు బైకులు నడిపి దొరికితే న్యాయస్థానంలో శిక్ష /జరిమానా తప్పదని అన్నారు. మైనర్లకు వాహనాలిచ్చే తల్లిదండ్రులపై సైతం కేసులు నమోదు చేస్తామని,మైనర్లు డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులు బాధ్యత వహించాల్సి వుంటుందని పెర్కొన్నారు. ముఖ్యంగా లక్షలు ఖర్చుచేసి కొనుగోలు చేస్తున్న యువత దానిని నడపడానికి అవసరమైన డ్రైవింగ్ లైసెన్స్ మాత్రం తీసుకోవడం లేదని, హై స్పీడుతో బైకులు నడుతున్నవారిలో మైనర్లే అధికం వున్నారని,



ఉత్సాహంగా పరుగులు పెట్టే క్రమంలో యాక్సిడెంట్లకు కారణమవుతున్నారని, ఇలాంటి విషయాల్లో పిల్లలకు మంచిచెడు చెప్పాల్సిన భాధ్యత తల్లిదండ్రులపై వుందని అన్నారు.ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని అన్నారు. ఈ ఏడాది మూడు నెలలలో 243 రోడ్డు ప్రమాదాలు జరిగితే ..84 మంది మృతి చెందారని,మరో 686 మందికి తీవ్రమైన గాయాలు అయ్యాయని పెర్కొన్నారు.

# కార్మిక దినోత్సవం మేడే ను జయప్రదం చేయండి

**పులివెందుల ముద్దనూరు మన ప్రజాప్రతినిధి న్యూస్:**ప్రపంచ కార్మిక దినోత్సవం మే 1న జరిగే మేడేని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ తెలిపారు. ముద్దనూరులో సోమవారం నాడు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం నందు మేడే కు సంబంధించినటువంటి కరపత్రాలను సిఐటియు నాయకులు మరియు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం ) నాయకులు ప్రమీల,కళావతి తదితరులు తో కలిసి కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 8 గంటల పని విధానాన్ని సాధించుకున్న రోజు గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా కార్మికులందరూ కలిసి జరుపుకునే పండుగ మేడే అన్నారు. అంతటి చరిత్ర కలిగినటు



వంటి ఎనిమిది గంటల పని విధానాన్ని కేంద్ర ప్రభుత్వం కొత్తగా కార్మిక లో హక్కులు హరించే విధంగా నిర్ణయాలు తీసుకుని ఎనిమిది గంటల పని విధానాన్ని నిర్వీర్యం చేసి 12 గంటల దినాన్ని అమలు చేయడానికి కేంద్రం కుయుక్తులు పడుతుందన్నారు. కార్మికుల హక్కులను కాపాడుకోవడం కోసం ఎనిమిది గంటల పని విధానాన్ని సిఐటియు అనేక పోరాటాలు కార్మికుల పక్షాన నిలబడి పోరాడడం జరుగుతుందని అన్నారు. అటువంటి చరిత్ర కలిగినటువంటి మేడేని ప్రతి ఒక్క కార్మికుడు జయప్రదం చేయాలని జయప్రదంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా ముద్దనూరులో సిఐటియు ఆధ్వర్యంలో మే 1న మేడే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు హైమావతి చంద్రకళ గంగాభవాని, పి విజయమ్మ,వి భవాని, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు చంద్ర ఓబులేసు తదితరులు పాల్గొన్నారు

# పేస్ జూనియర్ కాలేజ్ పై చర్యలు తీసుకోవడంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు విఫలం

**ప్రొద్దుటూరు మన ప్రజాప్రతినిధి న్యూస్:**నిబంధనలు పాటించని ఫేస్ జూనియర్ కాలేజ్ పై చర్యలు తీసుకోవాలని పిఎస్వైఎఫ్ (ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య) రాష్ట్ర కన్వీనర్ ఓబులేసు కత్తి ఆధ్వర్యంలో తాసిల్దార్ గంగయ్య కు వినతి పత్రం అందజేశారు స్థానిక ప్రొద్దుటూరు పట్టణంలోని మోడంపల్లి బైపాస్ రోడ్డు లోని రోడ్డు పక్కన ఉన్న ఫేస్ జూనియర్ కాలేజ్ పై చర్యలు తీసుకోవాలని ఇంటర్మీడియట్అఫిలియేషన్ నామ్స్ ప్రకారం విశాలవంతమైన గదులు ఎటువంటి శబ్దాలు పొల్యూషన్లు లేని చోట అన్ని వసతులతో రెండు ఎకరాల స్థలం నందు ఏర్పాటు చేయవలసిన ఇంటర్మీడియట్ కాలేజ్ ని ఒక బైపాస్ రోడ్డు అనుకొని నాలుగు అంతస్తుల బిల్డింగ్ నందు అపార్ట్మెంట్ లో నడుపుతున్న అకాడమీ పేరుతో విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తా ఉన్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులైన ఆర్జెడి గారు ఆర్ ఐ ఓ గారు పూర్తిగా విఫలం చెందారని నీట్,జేఈఈ మెయిన్స్, ఎంసెట్,వంటి పేర్లతో కోచింగ్ సెంటర్ ను కాలేజీ గా మార్చి పోయిన సంవత్సరం పరిమిషన్ లేకున్నా కూడా నడిపి ఇంటర్ అడ్మిషన్లు చేసుకుంటే ఇంటర్మీడియట్ అధికారులు ఇటువంటి కాలేజీలపైన చూసి చూడనట్లు వ్యవహరించడం జరిగింది అలాగే



ఈ సంవత్సరం కూడా అక్రమ అడ్మిషన్ల పేరుతో విచ్చలవిడిగా అడ్మిషన్లు చేసుకుంటూ మేము అన్ని కోర్సులకు కోచింగ్ ఇస్తామంటూ ముందస్తు ఇంటర్మీడియట్ అడ్మిషన్లు చేసుకుంటూ డొనేషన్ల రూపంలో లక్షలాది రూపాయలు విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెట్టి మోసపూరితంగా అడ్మిషన్లు చేసుకోవడం జరుగుతోంది కనీసం పార్కింగ్ ప్లేస్ కానీ సైకిల్ స్టాండ్ గాని గ్రౌండ్ గాని లేని కాలేజీకి గుర్తింపు ఇచ్చిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారిని సస్పెండ్ చేయాలని ఇటువంటి మోసపూరిత కాలేజీలపై చర్యలు తీసుకొని గుర్తింపును రద్దు చేయాలని ఎటువంటి హాస్టల్ పర్మిషన్ లేకుండా కూడా హిందూ స్మశానం ఎదురుగా ప్రైవేటు బిల్డింగ్ లో ఫేస్ అబ్బాయిల హాస్టల్ను ఏర్పాటు చేయడం జరిగింది ఇటువంటి సంఘటనలు వల్ల ఏదైనా సమస్య జరుగుతే ఎవరు బాధ్యత వహిస్తారని చెప్పేసి విద్యార్థి యువజన సమాఖ్యగా జిల్లా కలెక్టర్ గారికి జిల్లా ఎస్పీ గారికి జిల్లా జడ్జి గారికి తెలియజేస్తూ ఉన్నాము ఈ కాలేజీ యొక్క గుర్తింపును వెంటనే రద్దుచేసి కాలేజీ ని అక్కడి నుండి తరలించాలని ప్రమాదానికి నిలువుగా ఉన్న ఆ కాలేజీని తక్షణమే తొలగించాలని రాష్ట్ర ఇంటర్మీడియట్ కమిషనర్ కృతిక శుక్ల గారి దృష్టికి తీసుకెళ్తామని తెలియజేస్తున్నాం తక్షణమే ఆ కాలేజీ పై చర్యలు తీసుకోవాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో తాసిల్దార్ గంగయ్య గారికి వినతిపత్రంతో ఫిర్యాదు చేయడం జరిగినది తక్షణమే కలెక్టర్ గారికి పంపుతామని ఆయన ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ గారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో దళిత నాయకుడు బాబు,పిఎస్వైఎఫ్ జిల్లా కన్వీనర్ బయన్న తదితరులు పాల్గొన్నారు

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా :**కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం కోడి పందాలు పేకాట బెట్టింగులు లాంటివి రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ దమ్మపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సోమవారం రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ దమ్మపేట పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. కోడిపందాలు,పేకాట,బెట్టింగు లు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాల కదలికలపై నిఘా పెంచి దొంగతనాల కట్టడికి కృషి చేయాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో



అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సైబర్ నేరగాళ్లు చేస్తున్న



మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట సిఐ నాగరాజు రెడ్డి,దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆకునూరు గ్రామంలో శ్రీ రుద్ర సహిత శత చండీయాగం మహోత్సవం

**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:** చేర్యాల మండల కేంద్రంలోని ఆకునూరు గ్రామంలో శ్రీ రుద్ర సహిత శత చండీయాగ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో వేలాదిగా పాల్గొంటున్నారు. మూడవరోజు శ్రీ భవాని రుద్రేశ్వర స్వామి ఆలయంలో శత చండీ యాగానికి తెలంగాణ నలుమూలల నుంచి భక్తులు వేద పండితులు వచ్చి చండీయాగంలో పాల్గొంటున్నారు. కావున ప్రతి ఒక్కరు ఈనెల 30 తారీఖు చివరి రోజు కావడం వల్ల భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పాల్గొనవలసినదిగా యాగ మహోత్సవ ధర్మకర్తలు, భైరవభట్ల చక్రధర్, నాగిళ్ల హరికృష్ణ, కొడకండ్ల రాధాకృష్ణ శర్మ, వేద పండితుల ఆధ్వర్యంలో,చండీయాగం నిర్వహించడం జరుగుతుంది. ఈ యాగ కార్యక్రమానికి ప్రముఖ సంస్కృతిక ఆంధ్ర పండితుడు కాపురే గురూజీ, వచ్చి అందరిని ఆశీర్వదించడం జరిగినది ఈ కార్యక్రమానికి సిద్దిపేట, జనగామ జిల్లాలోని ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయగలరని కోరారు.



# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు

### ఇందిరమ్మ ఇండ్లు సరైన లబ్ధిదారులకు ఇవ్వాలి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కొంగరి వెంకట్ మావో






**మన ప్రజా ప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం:**చేర్యాల మండల కేంద్రంలోని ముస్త్యాల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పేర్ల ఎంపికలో అవకతవకలకు పాల్పడు తున్న అధికార పార్టీ పై చర్యలు తీసుకోవాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు వెంకట్ మావో అన్నారు సోమవారం రోజున ముస్త్యాల గ్రామ పంచాయతీ వద్ద ఇండ్లు లేని పేదవారితో కలిసి ఆందోళన నిర్వహించారు అనంతరం పంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం అందజేశారు ఇందిరమ్మ ఇండ్ల అవకతవకలపై వెంకట్ మావో మాట్లాడుతూ గ్రామంలో ముప్పై పేర్లతో కూడిన ఇండ్ల జాబితా వచ్చిందని తెలిసి గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లి చూడగా పదిహేడు మందికి పైగా ఇల్లు మరియు స్థిర చరాస్తులు కలిగిన వారికే వచ్చినవని ఇల్లు లేని పేద వారికి రాలేదని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్ల మంజూరు చేస్తామని చెప్పినప్పటికి ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసి వాటి ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఉన్నప్పటికీ అవేమీ పట్టించుకోకుండా అధికారులు పూర్తిగా కొంతమంది అధికార పార్టీ నాయకుల చేతిలో కీలుబొమ్మలుగా వ్యవహరిస్తూ లబ్ధిదారుల ఎంపికలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ నిరుపేదలైన అసలైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. ఈ జాబితాను అధికారులు సవరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని అన్నారు.ఇదే విషయమై పంచాయతీ సెక్రెటరీ వివరణ కోరగా 327 మందితో కూడిన జాబితాను పై అధికారులకు పంపగా అందులో 30 మందితో కూడిన లబ్ధిదారుల జాబితా మాకు వచ్చిందని ఆ జాబితా ప్రకారం అర్హులైన వారికి ఇండ్లు కేటాయిస్తామని అన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

# 150 సోలార్ కెమెరాలు కొనుగోలు చేశామని తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు....




**ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా:**శాంతి, భద్రతల దృష్ట్యా నగరంతోపాటు తిరుపతి జిల్లా లో వివిధ ప్రదేశాలలో అమర్చేందుకు 10 లక్షల విలువైన 150 సోలార్ కెమెరాలను కొనుగోలు చేశామని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఐపిఎస్ అన్నారు.తిరుపతిలోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాల యం లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి వి. హర్షవర్ధన్ రాజు ఐపిఎస్ మీడియా తో మాట్లాడారు.సోలార్ కెమెరాలు సౌర శక్తితో పనిచేస్తాయని, ఇవి పర్యావరణానికి అనుకూలంగా ఉండటంతో పాటు చాలా అడ్వాన్స్ ఫీచర్స్ కలిగి ఆడియో మరియు వీడియో ఉంటుందన్నారు.సోలార్ కెమెరాలు విద్యుత్ అంతరాయం ఉండదన్నారు. సౌర శక్తితో పని చేస్తాయని, విద్యుత్తు లేని ప్రాంతాల్లో కూడా ఈ కెమెరాలు ఏర్పాటు చేసుకునే సౌకర్యంగా ఉంటుంది.వైర్లెస్ కనెక్టివిటీతో ఉంటుందని, స్మార్ట్ ఫోనులో మనం ఎక్కడ ఉన్న పర్యవేక్షించవచ్చున్నారు.ఇది మొబైల్ సిమ్ కార్డు ఆధారంగా పనిచేస్తుందన్నారు.ప్రధానంగా తిరుమలలో శాంతిభద్రతల దృష్ట్యా 20 సోలార్ కెమెరాలు కూడా ఏర్పాటు చేస్తున్నమన్నారు .అంతేకాకుండా తిరుపతి, చంద్రగిరి ఇతర ముఖ్య ప్రాంతాల్లో అత్యాధునిక టెక్నాలజీ కలిగిన సోలార్ సిసి కెమెరా అమర్చేందుకు ఎర్పాట్లు చేస్తున్నమన్నారు. ఇప్పటికే జిల్లా లోని వివిధ ప్రదేశాలలో బ్లాక్ స్పాట్స్ గుర్తించామన్నారు. సోలార్ కెమెరాలు అమర్చడం ద్వారా కొంతవరకు అకతాయల, అల్లరి మూకలకు చెక్ పెట్టవచ్చున్నారు.గరుడ వారిది పై బ్లాక్ స్పాట్స్ గుర్తించి సోలార్ సిసి కెమెరాను ఏర్పాటు చేస్తాము.అనుకోని సంఘటనలు జరిగినప్పుడు సోలార్ సిసి కెమెరాలు మనకు ఎంతగానో ఉపయోగపడుతుంది.జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని దేవాలయాలలో పూర్తి స్థాయి లో సెక్యూరిటీ ఏర్పాటు చేశాము. పోలీసు సిబ్బంది వెళ్లని ప్రదేశం కూడా డ్రోన్ కెమెరాతో వెళ్ళి గాలిస్తున్నాం.ఇలా చేయడం ద్వారా మెన్ పవర్ సేవ్ అవుతుంది.డ్రోన్ కెమెరాలతో గడిచిన కాలంలో గంజాయి స్థావరాలతో పాటు నాటుసారాయి స్థావరాలపై దాడులు చేసి కొంత మందిని అరెస్ట్ చేశామన్నారు.హోం స్టే కు సంబంధించిన లిస్ట్ మా వద్ద ఉంది.ప్రతి రోజు హోం స్టేలను మా సిబ్బంది చెక్ చేస్తున్నాము.హోం స్టే లో ఎదైన వివాదా లు జరిగితే అలాంటి వాటి పై యాక్షన్ సిరియస్ గా ఉంటుంది.జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారి పై కఠినమైన చర్యలు తీసుకుంటాము. ఈ కార్యక్రమంలో శ్రీ కె. రావిమనోహరచారి అదనపు ఎస్పీ, శ్రీ. సాదిక్ ఆలీ సీఐ ఎస్పి, శ్రీ వినోద్ కుమార్ సీ.ఐ. సైబర్ క్రైమ్స్,శ్రీ ఈశ్వర్ సీఐ కమాండ్ కంట్రోల్ శ్రీ రమణారెడ్డి ఆర్ఐ లు పాల్గొన్నారు.

# సత్యవేడు సబ్ రిజిస్టర్ వైఖరి పై కాంగ్రెస్ ధ్వజం.....

### సూళ్లూరుపేట ఆర్డీవోకు వినతి.......





**పజా ప్రతినిధి తిరుపతి జిల్లా.:**సత్యవేడు సబ్ రిజిస్టర్ వైఖరిపై తిరుపతి జిల్లా కాంగ్రెస్ నేతలు తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు చట్టాన్ని అతిక్రమించి కొన్ని భూములను ఈమె రిజిస్ట్రేషన్ చేయడం దారుణమైన చర్యగా తిరుపతి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బాలగురువం బాబు పేర్కొన్నారు నోటిఫికేషన్ ఉన్న భూములను ఈమె రిజిస్ట్రేషన్ చేయడం చట్టానికి తూట్లు పొడిచి నట్లేనని బాబు వెల్లడించారు తిరుపతి జిల్లాలో రెవెన్యూ కార్యాలయాలు అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని, సూళ్లూరుపేట డివిజన్లో కూడా పైసలు ఇవ్వనిదే పనులు జరగడం లేదని బాబు ధ్వజమెత్తారు వివిధ సమస్యలపై జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సులూరుపేట ఆర్డీవో కిరణ్మయికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

# రూ. 2.5 కోట్ల విలువగల 72 ఎర్రచందనం దుంగలు స్వాధీనం..



**ప్రజా ప్రతినిధి శ్రీకాళహస్తి నియోజకవర్గం:**ఏడుగురు ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్ ఒక లారీ, మరో కారును స్వాధీనం చేసుకున్న టాస్క్ ఫోర్స్ తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి అటవీ ప్రాంతంలో 72 ఎర్రచందనం దుంగలతో పాటు ఒక లారీ, ఒక కారు స్వాధీనం చేసుకుని, ఏడుగురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు.టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్.సుబ్బారాయుడు కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ శ్రీ జి. బాలిరెడ్డి మార్గానిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ ఎస్ ఐ సి. వినోద్ కుమార్ టీమ్ ఆదివారం శ్రీకాళహస్తి అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లు తనిఖీ చేసి కాటూరు ఫారెస్ట్ బీటు పరిధిలో పంగూరు మెయిన్ రోడ్డు దొమ్మరపాళెం వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. సోమవారం ఉదయం ఒక కారు, దాని వెనుక ఒక లారీ కొద్దీ దూరం లో ఆపి, అందులోని వ్యక్తులు పారిపోయే ప్రయత్నం చేశారు. దీంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని చేరుకుని చుట్టుముట్టారు. లారీని పరిశీలించగా అందులో 72 ఎర్రచందనం దుంగలు కమీపించాయి. వాటి విలువ సుమారు రూ. 2.5కోట్లు ఉంటుందని అంచనా వేశారు. వాహనాల్లో ఉన్న వారిని అరెస్ట్ చేయగా వారిలో నలుగురు తిరుపతి జిల్లాకు చెందిన వారు గాను, మరో ముగ్గురిని తమిళనాడు వాసులుగా గుర్తించారు. వారిని ఎర్రచందనం దుంగలతో సహా తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. డీఎస్పీలు వీ. శ్రీనివాసులురెడ్డి, షరీఫ్ లు విచారించగా సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రాత్రి పగలు తేడా లేకుండా కుంటలు కాలువలు విధ్వంసం చేస్తున్న మట్టి మాఫియా

### ...బొమ్మకుంటలో క్వారీలను తలపించేలా అక్రమ తవ్వకాలు
### ...వెలికట్ట, ఆరెపల్లి గ్రామ శివారులోని బొమ్మకుంట చేరువులో అక్రమంగా చేపడుతున్న మట్టితవ్వకాలు
### ...బావులను తలపించేవిదంగా తీసిన గొయ్యిలు, మామూళ్ల మత్తులో ఇరిగేషన్ అధికారులు...





**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**మట్టి మాఫియా బరితెగించి పెట్రేగిపోతున్నారు. అనుమతులు లేని అక్రమ మట్టి దందా జోరుగా సాగుతున్న, సంబంధిత ఇరిగేషన్ అధికార యంత్రాం గం మాముళ్ల మత్తు వీడక పట్టించుకోవడం లేదు.రాత్రి పగలు తేడా లేకుండా, ట్రాక్టర్లతో చెరువు మట్టిని తోడేస్తూ వెంచర్లకు, ఫంక్షన్ హాల్ నిర్మాణాలకు, రైతుల పేరు చెప్పి తరలిస్తున్నారు. ట్రాక్టర్ల వేగం తాకిడికి రోడ్లన్నీ ధ్వంసం అయ్యి, దిచక్ర వాహన దారులకు, పాదాచారులకు, ఆటోలు, కార్లు వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. అంటే అక్రమ మట్టి రవాణా యంత్రలతో ఏ మేర కు కొనసాగుతుందో అర్థం చేసుకోవచ్చు,మండలంలో కొండలు గుట్టలు చెరువులు కాలువలు అసైన్డ్ భూములు అనే తేడా లేకుం డా తోడేస్తున్నారు మట్టిని. మండల పరిధిలో పదుల సంఖ్యలో ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా ఉండి అక్రమాలను నిలదీసే పేరున్న సంస్థల వ్యక్తులు కూడా చేతివాటం చూపించి అక్రమా ర్కులకు హస్తం అందిస్తున్నట్లు ప్రజారోపణలు వినిపిస్తున్నాయి. వారు నిజానికి ప్రజా శ్రేయస్సు కోరుతూ ప్రభుత్వానికి వారధిగా నడుచుకోవాలనుకుంటే ఇలాంటి అక్రమాలకు తావివ్వకుండా ప్రజల్లోకి తీసుకెళ్ళేవారని అంటున్నారు పలు యువ జన సంఘా ల నాయకులు. అధికారులతో పాటు వీరి అండదండలుకూడా ఎక్కువే కనుక ప్రకృతి సంపదలో భాగమైన చెరువులు, చెరువులో ఉండే మట్టిని పెకిలించి, మొరంను తరలించడంతో ఓ పక్కన భూగర్భ జాలాలు అడుగంటి తాగు,సాగునీరు అందక గోంతెండి, పంటపొలాలు బిటలువారిపోతుంటే మరో పక్కన అక్రమ మట్టి తవ్వకాలు చేపట్టి వ్యాపారులు లక్షల రూపాయలు కాజేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ జేబులు నింపుకుంటు న్నారు.ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించిన వ్యర్ధమేనని ప్రజలు టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులకు సమాచా రం అందిస్తే వారుకూడా నోట్ల మాయలో పడి అక్రమార్కుల పంచన చేరి వారు చెప్పిందానికి తానాటే తందాన అంటూ, సంబంధిత అధికారుల నుండి అనుమతులు తీసుకున్నారంటాని ప్రజలకు వివరించడం సిగ్గు చేటుగా ఉండంటున్నారు కొంతమంది.నిబంధనల ప్రకారం ఇచ్చిన అనుమతుల్లో ఉన్న విదంగా మీటర్ నర నిమ్నత, తవ్వకాలు చేపట్టాలి కాని అందుకు భిన్నంగా ఏలాంటి అనుమతులు లేకుండా అక్రమ తవ్వకాలు చేపట్టుతున్నారు. ఇది గమనిస్తున్నా ప్రజలు, చట్టం అక్రమార్కుల చుట్టమా..? అధికారులు సాపేక్షనా.?అంటున్నారు. మండల పరిధిలో ఏ గుట్ట చూసిన,ఏ చెరువు చూసిన బావులను తలపించే విదంగా కనిపిస్తున్నాయి.ప్రతి రోజు వందల సంఖ్యలో వాహనాల ద్వారా తవ్విన మట్టిని తరలిస్తుంటే అధికారులెవ్వరు కూడా అటువైపు చూసినాపాపన ఉండరు. ఈ అక్రమ మట్టి తవ్వకాలు గత పదిరోజుల నుండి జోరుగా బొమ్మకుంట చెరువులో అక్రమ మట్టిని తోడుతూ రవాణా చేస్తూ, సొమ్ము చేసుకుంటున్న మట్టి తోడేళ్ల తీరు మరింత ఎక్కువై రాత్రి, పగలు అనే తేడాలేకుండా జోరు పెంచిన విషయం ఇరిగేషన్ అధికారులను మేల్కొలిపే విదంగా సమాచారం అందించిన స్పందించక పోవడం గమనార్ధంగా ఉందంటున్నారు ప్రజలు. జిల్లాలో ఎటు చూసి నా అక్రమ మట్టి రవాణా జోరుగా సాగుతోంది. అక్రమార్కుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా దందాను యథేచ్ఛ గా సాగిస్తున్నారు. జిల్లాలోని ప్రధానంగా , కొండపాక మండల పరిధిలోనే మట్టి సూరులు అధికంగా ఉన్నారు. ప్రభుత్వాలు మారిన వారి తీరుమారని వైనం కొండపాక మండలంలో అధికం గా ఉందంటున్నారు ప్రజలు. : ఇరిగేషన్ అధికారి, డి ఈ వివరణ...ఇరిగేషన్ అధికారి,డి ఈ మహేష్ కు ఫోన్ ద్వారా వివరణ కోరగా చెరువు మట్టి అనుమతుల కోసం అర్జీ పెట్టుకున్న విషయం నా దృష్టికి రాలేదు, మండలంలో మా సంబంధిత అధికారి ఏ ఈ భాగ్యలక్ష్మి ఉంటుంది వారికి తెలుసు ఏదైనా ఉంటె అర్జీని పర్శిలించి సరైన స్థానానికి చేరుకొని అనుమతులు ఇవ్వచ్చునలేదా అనేది చూశాక, నిబంధనల ప్రకారం అర్జీదారునికి కావలసిన మట్టి వివరాలు తెలుసుకున్నకే మీటర్ లోతుతో పొడవును చూపించి గుర్తు పెడతాము. నిబంధనలు ఉల్లంగిస్తే చర్యలు తీసుకొని అనుమతులు రద్దు చేస్తామన్నారు.

# సత్తుపల్లి లో భూభారతి చట్టం పై అవగాహన సదస్సు

## పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా కలెక్టర్






**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఏప్రిల్ 28:**ఖమ్మం జిల్లా సత్తుపల్లి ది.28-04-25(సోమవారం)-భూ భారతి చట్టంతోనే రైతుల భూ సమస్యల పరిష్కారం అవుతాయని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామ్ రెడ్డి , సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.సత్తుపల్లి పట్టణం-రాణి సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ లో 2025 భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు. రైతుల సంక్షేమాభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం తీసుకువచ్చిందని, భూ వివాదాల సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం ఎంతగానో దోహదపడుతుందని, నూతన చట్టం భూ భారతి గురించి క్లుప్తంగా రైతులకు వివరించారు.ప్రజలకు ఎలాంటి భూ వివాదాలకు తావులేకుండా రైతులకు సంబంధించిన భూముల పై వారికే పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం పలు కొత్త అంశాలను పొందుపరుస్తూ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం తెచ్చిందన్నారు..ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి చట్టం అమలు చేస్తున్నట్లు తెలిపారు.భూ భారతి 2025 చట్టంలో చాలా పకడ్బందీగా ఏర్పాటు చేశారని తెలిపారు..ప్రభుత్వం ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు, హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో తీసుకుని రాబోతుందని పేర్కొన్నారు..భూముల రికార్డుల్లో ఏదైనా తప్పులు జరిగి ఉంటే ఈ చట్టం ద్వారా సవరణకు అవకాశం కల్పిస్తార న్నారు..భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు..ఎకరాకు రూ.2500 మ్యూటేషన్ రుసుము ఉంటుం దన్నారు.ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న సాదా బైనామాల పరిష్కారం ఈ చట్టం ద్వారా వేగవంతం కావడంతో పాటు, వారసత్వ భూముల మ్యూటేషన్ను గడువులో పూర్తిచేయడం, హక్కుల సంక్రమణను అధికారికంగా నమోదు చేయడం ద్వారా వ్యవస్థ మరింత బలోపేతం,నిబద్ధతతో పని చేస్తుందని ఖమ్మం ఎంపీ, సత్తుపల్లి ఎమ్మెల్యే,ఖమ్మం కలెక్టర్ లు తెలిపారు.. భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయ బద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు,ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయసహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణను శాస్త్రీయంగా చేస్తూనే, మోసపూరితంగా పొందిన ప్రభుత్వ భూముల పై పట్టాలను రద్దుచేసే అధికారం ఈ చట్టం ద్వారా కల్పించబడిందని, భూభారతి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తోందని పేర్కొన్నారు. గ్రామాల్లో మండల వ్యవసాయాధి. కారుల సహకారంతో రైతు వేదికల వద్ద రెవెన్యూ సదస్సులు నిర్వహించి, ఈ చట్టం పై అవగాహన కార్యక్రమాలు చేపడతా మని, భూసమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టం పై అవగాహనను ఏర్పరచుకోవాలని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించా రు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కల్లూరు RDO, సత్తుపల్లి MPDO,సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు, పట్టణం, మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ నాయకులు, కార్యకర్తలు,రైతులు, రెవిన్యూ సిబ్బంది, పాల్గొన్నారు

# మార్కండేయ పద్మశాలి సమాజం నూతన కార్యవర్గం ఎన్నిక

**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :** దుద్దెడ మార్కండేయ పద్మశాలి సమాజం నూతన కార్యవర్గం ఎన్నికలు ఆదివారం కులసమాజం భవనంలో నిర్వహించారు. ఏకగ్రీవంగా జరిగిన ఎన్నికల్లో సర్వ సభ్యులు కుల సమాజ అధ్యక్షులుగా బొజ్జ నరేందర్,ఉపాధ్యక్షులుగా పంతం వెంకటేశం,ప్రధాన కార్యదర్శిగా వైద్యుల రామచంద్రం,సహాయ కార్యదర్శిగా గోనె రమేష్ లతో పాటు కార్యవర్గ సభ్యులుగా వైద్యుల లక్ష్మీనారాయణ,బొజ్జ జగదీశ్వర్, కూచన్ రాములు, సలహాదారులుగా బింగి భాస్కర్ , బొజ్జ తిరుపతి, పులగం సత్యనారాయణ,తాళ్ళ రాజేంద్రప్రసాద్ లను సర్వసభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు బొజ్జ నరేందర్ మాట్లాడుతూ తమకు సర్వసభ్యులు తమకు కట్టబెట్టిన పదవికి అందరి సహకారంతో న్యాయం చేస్తూ కుల సమాజ అభివృద్ధికి, పలు సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతపరిచి సేవలందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుద్దెడ మార్కండేయ పద్మశాలి సమాజం సర్వసభ్యులు పాల్గొన్నారు.



# రైతులకు శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం తీసుకుని వచ్చింది.....

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్...



**మనప్రజాప్రతినిధి//సూర్యాపేటజిల్లా:**ధరణిలో భూ సమస్యల పరిష్కారం కోసం ఎన్నో రోజులు ఎదురు చూడాల్సి వచ్చిందని రైతుల సందేహాలను నివృత్తికి రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి రోజున భూభారతి చట్టాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అమలు పరిచారని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ తెలిపారు. సోమవారం హుజూర్నగర్ పట్టణంలోని స్వర్ణ వేదిక ఫంక్షన్ హాల్ నందు రైతులకు భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తెజస్ మాట్లాడుతూ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని వాటి నియమాలను కూడా తెలిపిందని ఈ విధానం ద్వారా సులువుగా భూ సమస్యల పరిష్కార మార్గం చూపేలా భూభారతి చట్టం ఉందన్నారు రాష్ట్రంలో ఇప్పటికె నాలుగు జిల్లాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి భూభారతి చట్టాన్ని అమలు చేస్తూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. భూభారతిచట్టంపై రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేయడానికె ఈ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. భుములకు సంబంధించిన ప్రతి సమస్యను భూభారతి చట్టం ద్వారా పరిష్కరించుకోవచ్చుని పేర్కొన్నారు.ప్రతి కమతానికి భూధార్ కార్డును కేటాయించి దీనిలో హద్దులుతో కూడిన మ్యాప్ పొందుపరిచనున్నట్లు తెలిపారు. అలాగే భవతి చేసేటప్పుడు కుటుంబంలోని ప్రతి ఒక్కరికి నోటీసులు ఇచ్చి ఆ తర్వాతే రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. గతంలో జరిగిన కమిటేషన్ల పై అప్పిల్ చేసుకునేందుకు ధరణిలో అవకాశం లేదని కానీ భూభారతిలో ముటేషన్ల పై అభ్యంతరాలు ఉంటే రెండు అంచెలుగా అప్పిల్ చేసుకునేందుకు అవకాశం కల్పించిందని అన్నారు.త్వరలో జిల్లాకు ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసుకుని పరిశీలించిన పిదప జిల్లాలోని అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు తీసుకొని అక్కడికక్కడే కొన్ని సమస్యలు పరిష్కారం చేసి మిగిలిన వాటిని భూభారత్ ద్వారా పరిష్కరించేందుకు అధికారులు తగు చర్యలు తీసుకుంటారని తెలిపారు. భూభారత్ చట్టంపై రెవెన్యూ అధికారులకు శిక్షణ ఇచ్చి పూర్తిగా అవగాహన కల్పించామన్నారు. ముందుగా ఆర్డిఓ శ్రీనివాసులు భూభారతి లోని ఒక్కొక్క అంశాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు వివరించారు. అనంతరం తెలంగాణ గీతంతో కార్యక్రమం ప్రారంభించారు. సమావేశం పూర్తి అయిన తరువాత రైతులు తమ సమస్యలను తెలిపే నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేశ్ముఖ రాధిక అరుణ్ కుమార్,డి సి సి బి డైరెక్టర్ డి వెంకటేశ్వర్లు,డిఎఒ రాజేందర్ రెడ్డి, ఏ డి ఏ రవి, ఇన్చార్జి తాసిల్దార్ నాగేందర్, ఎంపీడీవో లావణ్య ,పిఎసిఎస్ చైర్మన్లు శౌర రెడ్డి, జి నాగేందర్, గోపాలరావు ప్రజాప్రతినిధులు సిబ్బంది పాల్గొన్నారు.

# వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందికి చలువ కళ్ళజోళ్ళు, వాటర్ బాటిల్స్ పంపిణీ



**నేరేడుచర్ల (మన ప్రజాప్రతిని దినపత్రిక ):**నేరేడుచర్ల వాసవి, వనిత క్లబ్బుల ఆధ్వర్యంలో స్థానికపోలీస్ స్టేషన్ సిబ్బందికి గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి సహకారంతో చలువ కళ్ళజోళ్లను, స్థానిక శ్రీ సాయి స్టీల్ అండ్ జనరల్ స్టోర్స్ యజమాని ఐత శంభు లింగం సహకారంతో వాటర్ బాటిల్స్ ను అందజేశారు, ఎస్ ఐ రవీందర్ తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బందికి పంపిణీ చేశారు, ఈ సందర్భంగా గవర్నర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో విధి నిర్వహణలో పోలీస్ సిబ్బంది ఎండ తీవ్రతతో, దాహంతో ఇబ్బందులు ఎదుర్కొంటారని వీటి నుండి కొంత మేరకు ఉపశమనం పొందడానికి కళ్ళజోళ్ళు వాటర్ బాటిల్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ పిఆర్ఓ గరిణె అరుణకుమారి, ఐఇసి అధికారులు పవిత్రం శ్రీనివాస్, రేణిగుంట్ల శ్రీనివాస్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఉప్పల విద్యాసాగర్, జిల్లా ఆరోగ్య శిబిరాల ఇంచార్జ్ రాచకొండ శ్రీనివాసరావు, జిల్లా సాంప్రదాయాల ఇంచార్జ్ విరవల్లి శ్రీలత కోటేశ్వరరావు, రీజియన్ చైర్మన్ వెచ్చ సతీష్, జోన్ చైర్మన్ గెల్లి లక్ష్మీనరసింహారావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు ఐత కృష్ణ సుమంత్, వనిత క్లబ్ అధ్యక్షురాలు గరిణెజ్యోతి, మాజీ అధ్యక్షుడు ఊటుకూరు నటరాజ్, గంధం అశోక్, పోలీస్ సిబ్బంది లక్ష్మయ్య, వీరాంజనేయులు, మండవ వెంకన్న, జ్యోతి, స్పందన తదితరులు పాల్గొన్నారు

# ఎట్టకేలకు ఫూలే సినిమా థియేటర్లలో విడుదల పట్ల హర్షం

### బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు హర్షం



**హైదరాబాద్ (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ) :** సోమవారంనాడు వారు బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం లో పాత్రికేయులతో మాట్లాడుతూ అన్ని అడ్డంకులను అధిగమించిన తర్వాత భారతదేశం అంతటా. కొన్ని సన్నివేశాలకు సంబంధించి బ్రాహ్మణ సంఘాల అభ్యంతరాల మేరకు CBFC దాదాపు 30 నిమిషాల సినిమాను కట్ చేసిందని మహాత్మా జోతిరావు పూలే మరియు సావిత్రీబాయి పూలే ప్రారంభించిన సంఘ సంస్కరణ చరిత్ర నిజంగా ప్రశంసించదగినదని కట్స్ తర్వాత కూడా, సినిమా అద్భుతంగా మరియు చూడదగ్గదిగా ఉందని దర్శకుడు అద్భుతంగా తీర్చిదిద్దారని. వ్యర్థ పదార్థాలతో మభ్యపెట్టి ఆడపిల్లను చక్రాల బండిలో పాఠశాలకు తీసుకురావడం వంటి కొన్ని సన్నివేశాలు సినిమా వ్యతిరేకుల హృదయాలను తాకాయని బ్రాహ్మణ పూజారి లేకుండా సత్య శోధక్ సమాజ్ జరిపిన వివాహాలను సమర్థించే కోర్టు సన్నివేశం వీక్షకుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఫోటోగ్రఫీ అద్భుతంగా ఉందని భార్యాభర్తల సంబంధాన్ని వర్ణించే ఈ పాట అసాధారణమైనదని మరియు ప్రేక్షకులు అద్భుతమైన పూలే జంట గురించి ఆలోచిస్తూ థియేటర్ నుండి బయటకు వస్తున్నారని. మొత్తం మీద అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే దంపతులు సమాజానికి చేసిన అమూల్యమైన మరియు అమూల్యమైన సహకారం, బాలికల విద్య, అంటరాని పిల్లలకు పాఠశాలలు, రైతుల సమస్యలు మరియు శిశువులు మరియు వితంతువులను రక్షించడం మరియు అతని ఇంటి నుండి నీరు అందించడం ద్వారా అంటరానితనాన్ని తొలగించడం చాలా చక్కగా చిత్రీకరించబడ్డాయని. క్లుప్తంగా చెప్పాలంటే ఈ సినిమా తీసిన దర్శక, నిర్మాతలకు అభినందనలు. తెలియజేస్తున్నామని ఇది ఒక మాస్టర్ పీస్ మరియు దానిని వెండిపై చూడాలని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలు ఆదరించాలని వారు కోరారు హైదరాబాద్ లో ఇది PVR INOX, కాచిగూడ, PVR INOX, పంజాగుట్ట, అత్తాపూర్లో విడుదల చేయబడిందనివారు తెలిపారు

# ప్రజావాణి అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:**అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్ లు ఖమ్మం, ప్రజావాణిలో వచ్చిన అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి పరిష్కరించాలని అన్నారు. నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామానికి చెందిన ఎం.వేంకటేశ్వర్లు, ఆచార్లగూడెం గ్రామ రెవెన్యూ నందు ఉన్న సాయిలక్ష్మి పారా బాయిల్డ్ రైస్ ఇండస్ట్రీస్ నుంచి వస్తున్న కాలుష్యం వల్ల పంట నష్టం, ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, ఆ రైస్ మిల్లుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అదనపు కలెక్టర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం నగరం ముస్తాఫానగర్ కు చెందిన షేక్ సైదమ్మ తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాల ని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. దాచాపురం గ్రామానికి చెందిన ఎం. రాజా ఇందిరమ్మ గృహ సమగ్ర సర్వేలో అక్రమాలు జరిగాయని, అనర్హులకు ఇండ్ల కేటాయింపు చేసి అర్హులకు అన్యాయం జరిగిందని తెలుపుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం నగరానికి చెందిన ఎస్.కే. షాకీరబి తనకు కుటుంబ పోషణ కోసం రాజీవ్ వికాసం పథకం క్రింద క్యాంటీన్ ఏర్పాటుకు సహకరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# పెహల్గావ్ ఘటన దురదృష్టకరం

### ఐదవ వార్డు కౌన్సిలర్ అన్నగోని వినోద్ గౌడ్
### -వార్డు ప్రజలతో కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టిన కౌన్సిలర్



**మనప్రజాప్రతినిధి//సిద్దిపేట జిల్లా :**కాశ్మీర్ లోని పహెల్గావ్ లో జరిగిన ఘటన దురదృష్టకరమని వారి ఆత్మకు శాంతి చేకూరాలని బిఆర్ఎస్ ఐదవ వార్డు కౌన్సిలర్ అన్నగోని వినోద్ గౌడ్ తెలిపారు. సోమవారం సాయంత్రం తన వార్డు ప్రజలతో కలిసి కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వినోద్ గౌడ్ మాట్లాడుతూ తమ కళ్లెదుటే అయినవారిని కాల్చివేస్తుంటే ఏమి చేయలేని నిస్సహాయ పరిస్థితుల్లో ఉండటం ఎంతో కలచివేసిందని, అందుకు తాగిన ప్రతీకారం కచ్చితంగా భారత దేశం తీర్చుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ వాసులు ఏర్వ గణేష్, అల్లం ఎల్లం, బుర్ర చంద్రం, ఈశ్వర్ రెడ్డి, నరేష్, కిషన్, రాజశేఖర్, రాజురెడ్డి, సిద్దిరాములు, కొండల్ గౌడ్, మహిళలు, చిన్నారులు పలువురు పాల్గొన్నారు.

## బీడీ కార్మికుల కనీస వేతనం పెంచాలి..



**ప్రజా ప్రతినిధి అక్బర్పేట్ బొంపల్లి మండల్ సిద్దిపేట జిల్లా:**టి పి.యు.ఎస్ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి నందాల కిషన్ గౌడ్ బీడీ యాజ మాన్యం కార్మికులను వెట్టి చాకిరి చేయుంచు కుంటూ ఎన్నో కొర్రిలు పెడుతూ వారికి రోజు వారి కనీస వేతనం ఇవ్వడం లేదని ఆయన అన్నారు. వారి ఆరోగ్యంకు నష్టం వున్నా నా అక్క చెల్లెళ్ళు ఉపాధి లేక బీడీలు చుట్టూతు న్నారు అని ఆయన తెపిపారు. తంబాకు ఆకు నష్టం కంపెనీ తినుబండరాల ప్యాకెట్ తీసు కోవడం తప్పనిసరి నిబంధనలు కార్మికుల మీద రుద్దద్దు అని ఆయన అన్నారు.యాజమాన్యాల తీరు మార్చుకోకపోతే పెద్ద ఎత్తున వారి పక్షాన ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## టీబీ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లుపంపిణీ.



**( సూర్యాపేట జిల్లా)//హుజూర్నగర్:: మన ప్రజా ప్రతినిధి రిపోర్టర్:**టీబీ వ్యాధిగ్రస్తుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు న్యూట్రిషన్ కిట్టు సహాయకారిగా ఉంటుందని వైద్యాధికారి డాక్టర్ యశ్వంత్ కుమార్ అన్నారు. సోమవారం రోజున లింగగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణంలో ప్రభుత్వం ద్వారా అందించిన న్యూట్రిషన్ కిట్లను 34 మంది వ్యాధిగ్రస్తులకు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పోషకాహార లోపం పేదరికం, సరిపోని జీవన పరిస్థితుల వలన టీబీ వ్యాప్తి పెరిగి ప్రమాదకర స్థితిలో మరణాలు సంభవిస్తాయని అన్నారు. టిబివ్యాధి ,గ్రస్తులు పోషకాహారం మరియు క్రమం తప్పకుండా మందులు తీసుకోవడం వల్ల సులభంగా వ్యాధిని తగ్గించవచ్చును అని అన్నారు.టీబి క్యాంప్ నిర్వహణ ద్వారా మండల వ్యాప్తంగా త్వరగా టీబి రోగులను గుర్తించే అవకాశం ఉంటుందని కావున ప్రజలు గ్రామాల్లో నిర్వహించేట టువంటి క్యాంపులను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పద్మ, పిహెచ్ఎన్ఓ నూర్జహాన్ బేగం,సూపర్వైజర్ పద్మ, ఇంద్రాల రామకృష్ణ, ఉదయ గిరి శ్రీనివాస్,ల్యాబ్ టెక్నీషియన్ రమేష్,ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేడే కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**(సూర్యాపేట జిల్లా)//హుజూర్నగర్:: మన ప్రజా ప్రతినిధి రిపోర్టర్::** సోమవారం రోజున పాలకీడు మండలంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి వడ్డే సైదయ్య అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాశ్ పాల్గొని మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ మే ఒకటవ తారీఖున మండల కేంద్రంలో జరిగే ప్రపంచ కార్మిక దినోత్సవం (మే డే) కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాలు,ఉద్యోగ సంఘాలు, స్కీమ్ వర్కర్లు, ఆశ ,అంగన్వాడి ,మధ్యాహ్న భోజన కార్మికులు ,ఆటో కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు ,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## తెలంగాణ రాష్ట్ర కోకో టీం కోచ్ గా ఎంపికైన టేకుమల్ల వెంకటేష్

### అభినందనలు తెలిపిన డి ఐ ఓ రవీందర్ రెడ్డి



**మనప్రజాప్రతినిధి//సిద్దిపేట:**తెలంగాణ రాష్ట్ర కొ కో టీం కి ప్రభుత్వ కళాశాలలో పనిచేస్తున్న టి వెంకటేష్ నియామకం కావడం జరిగింది ఏప్రిల్ 30 నుండి మే 5 వరకు ఢిల్లీలో చత్రపతి శివాజీ స్టేడియంలో జరిగే జాతీయస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 19 కో కో పోటీలకు తెలంగాణ నుండి పాల్గొనే బాలుర కొ కొ టీం కు కోచ్ గా వ్యవహరిస్తారు సిద్దిపేట జిల్లా డి ఐ ఈ ఓ రవీందర్ రెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తరఫున మన సిద్దిపేట నుండి జాతీయస్థాయి పోటీలకు కోచ్ గా వ్యవహరించడం సిద్దిపేట జిల్లాకు ఎంతో గర్వకారణమని తెలిపారు సిద్దిపేట జిల్లా అండర్ 19 ఎస్.జి.ఎఫ్ కో-ఆర్డినేటర్ సమ్మయ్య గారు మాట్లాడుతూ వెంకటేష్ సిద్దిపేట జిల్లా అండర్ 19 పోటీల నిర్వహణలో కీలక పాత్ర పోషించాలని ఇలాగే అంచలంచెలుగా పైకి ఎదగాలని కోరారు తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ కనక చంద్రం గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర లో సిద్దిపేట జిల్లా తరఫున జాతీయస్థాయిలో పోటీలో పాల్గొనడానికి ఎంతో కృషి చేశాడని వెంకటేష్ క్రీడలలో ఎంతో ఆసక్తిని చూపుతారని ఇదే ఆసక్తితో ఉన్నత స్థానాలను చేరుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర కళాశాల ఎఫ్ ఎ సి ప్రిన్సిపల్ దేవయ్య , సిద్దిపేట జిల్లా గెజిటెడ్ లెక్చరర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి నగేష్ , సీనియర్ అసిస్టెంట్ విట్టల్, యాదగిరి, వెంకటరమణ, స్పోర్ట్స్ ఇంచార్జ్ అశోక్, తదితరులు పాల్గొని అభినందించారు...వెంకటేష్ సిద్దిపేట ఎస్ జి ఎఫ్ అండర్ 19 నిర్వహణలో గత కొన్ని సంవత్సరాలుగా కీలకపాత్ర పోషిస్తున్నారు

## ఏడవడం మన శరీరానికి మంచిదేనట.. దీంతో ఎలాంటి లాభాలు కలుగుతాయంటే..?

దుఃఖం.. తీవ్రమైన విషాదంలో ఉన్నా లేదా కష్టాలు, ఆపదల్లో చిక్కుకున్నా.. చాలా మందికి తెరలు తెరలుగా వస్తుంది. ఈ విషయంలో స్త్రీలు ముందుగానే ఎమోషనల్ అయి ఏడ్చేస్తుంటారు. పురుషులకు కూడా మనస్సులో తీవ్రమైన బాధ ఉంటుంది. కానీ వారు దుఃఖించారంటే ఇంట్లో ఉన్న స్త్రీలు ఎక్కడ డీలా పడిపోతారోనని తమ బాధను మనస్సులోనే దాచుకుని పైకి గంభీరంగా ఉంటారు. అయినప్పటికీ ఎవరికైనా సరే విపత్కర పరిస్థితుల్లో తీవ్రమైన దుఃఖం వస్తూనే ఉంటుంది. ఆ పరిస్థితులు వచ్చేందుకు అనేక కారణాలు కూడా ఉంటాయి. విద్య, ఉద్యోగం, వ్యాపారం, ఆర్థిక లేదా ఆరోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలు.. ఇంకా అనేక కారణాల వల్ల చాలా మంది తరచూ దుఃఖిస్తుంటారు. అయితే భావోద్వేగాల పరంగా చూసుకుంటే దుఃఖం అంత మంచిది కాదు. కానీ ఆరోగ్యానికి దుఃఖం అనేది మేలే చేస్తుందని పరిశోధకులు చెబుతున్నారు.దుఃఖించడం అంటే మనస్సులో ఉన్న బాధను బయట పెట్టడమే. దీంతో మనస్సు చాలా తేలికగా మారుతుంది. ఒక్కసారిగా బరువు అంతా బయటకు దించేసినట్లు అవుతుంది. అందుకనే మన బామ్మలు, తాతలు.. ఎవరైనా దుఃఖంలో ఉన్నారంటే ఏడవమనే చెబుతారు.దీంతో మనస్సులో ఉన్న బాధను పూర్తిగా కాకపోయినా చాలా వరకు తగ్గించుకోవచ్చు. ఏడవడం వల్ల ఒత్తిడి హార్మోన్లు సైతం తగ్గుతాయి. ఏడ్చినప్పుడు కన్నీళ్లు వస్తే ఇంకా మంచిదట.దీంతో కార్టిసోల్, అడ్రినో కార్టికో ట్రోపిన్ (ఏసీటీహెచ్) అనే ఒత్తిడి హార్మోన్ల ప్రభావం తగ్గుతుంది. ఫలితంగా మనస్సు ప్రశాంతంగా మారుతుంది.